క్లుప్తంగా

సీపీఆర్‌పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది

వైరా: వైరాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు బుధవారం స్థానిక క్లస్టర్ వైద్య శాల వారి ఆధ్వర్యంలో సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హర్ష మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితుల్లో వ్యక్తి గుండె ఆగిపోతే సీపీఆర్ చేయడం ద్వారా తిరిగి గుండె కొట్టుకునే ఆస్కారం ఉందన్నారు. ఈ విధానాన్ని ప్రతీ విద్యార్థి నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎస్ జెడ్.జాన్సన్, డి.అనంతరాములు, నరసింహారావు, హెల్త్ అసిస్టెంట్ రవి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా జట్టులో స్థానం



ఫరీదాతో హెచ్ఎం, పీఈటీ

బోనకల్: సంగారెడ్డి జిల్లాలో ఈనెల 16నుంచి జరగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి జిల్లా జట్టును ఇటీవల ఎంపిక చేశారు. ఈ జట్టులో ముష్టికుంట్ల ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని ఎస్‌కే.ఫరీదాకు చోటు దక్కింది. ఆమెను హెచ్ఎం భాగ్యలక్ష్మి, పీఈటీ నవీద్‌పాషా, ఉపాధ్యాయులు అభినందించారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం



అన్నదానంలో పాల్గొన్న మాలధారులు

కల్లూరు: మండలంలోని అయ్యప్ప మాల ధరించిన భక్తులకు గత ఆరు సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అఖిల భారత అయ్యప్ప ధర్మప్రచార సభ జిల్లా అధ్యక్షులు కాటేపల్లి రజనీకాంత్ అన్నారు. హిందూ సాంప్రదాయాలకనుగుణంగా 41 రోజుల పాటు నిర్విరామంగా నిర్వహించే దీక్ష అనంతరం శబరిమలైలో అయ్యప్ప ఆలయానికి చేరుకొని అయ్యప్ప అనుగ్రం కోసం నిష్ఠతో దీక్ష చేసే భక్తులకు దాతల సహకారంతో అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కల్లూరు బ్రాంచ్ అధ్యక్షుడు లంక అప్పలనాయుడు, కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు, బసవయ్య, అంజి, నరేష్, రాంబాబు, ఆంజనేయులు, మాధవరావు, చెన్నారావు, కిరణ్, ఉపేందర్, ప్రవీణ్, భక్తులు పాల్గొన్నారు.

పనికి తగిన వేతనం చెల్లించాలి

బోనకల్: ప్రభుత్వం ఆశావర్కర్లకు పనికి తగిన వేతనం చెల్లించాలని సీఐటీయూ మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన ఆశావర్కర్ల మండల మహాసభలో ఆయన మాట్లాడుతూ.. ఆశాలకు ప్రభుత్వం మొండిచేయి చూపిస్తుందన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష, కార్యదర్శులుగా యశోద, ఉషలతో పాటు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సీఐటీయూ నాయకులు అప్పాచారి, రావణ సరోజిని, విజయలక్ష్మి పాల్గొన్నారు.

పాఠశాలలకు ఆటవస్తువులు అందజేత

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఫిషరీస్ కాలనీ ప్రాథమిక పాఠశాల, మండలంలోని దాచాపురం, రెబ్బవరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ తరుపున రిటైర్డ్ ఉపాధ్యాయుడు కొంగర పురుషోత్తం బుధవారం ఆటవస్తువులను వితరణగా అందించారు. వీటిని మండల విద్యాధికారి కొత్తపల్లి వెంకటేశ్వరరావు, పీఆర్‌టీయూ మాజీ జిల్లా అధ్యక్షుడు వై.వెంకటేశ్వరరావు (వైవీ) చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు దాతలను అభినందించారు. కార్యక్రమంలో ఆళ్ల వెంకట్రావు, కొండలరావు, హెచ్ఎంలు నరసింహారావు, గోవర్ధన్‌రెడ్డి, సుధాకర్, రామకృష్ణ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు చోరీపై సంతకాల సేకరణ

కల్లూరురూరల్: మండలంలోని ముగ్గ వెంకటాపురంలో కాంగ్రెస్ నాయకులు ఓటు చోరీపై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతకాయల పుల్లారావు, పిట్టల విశ్వనాధం, రావి పాపారావు, చిలక మునిబాబు, పేర్కొన్నారు.

హైవేపై హైరానా..



నేషనల్ హైవేపై పల్టీ కొట్టిన కారు వద్ద పరిశీలిస్తున్న సీఐ మురళి (ఫైల్)



స్పీడ్ గన్ ద్వారా వాహనాలను పరిశీలిస్తున్న పోలీసులు

ప్రమాదకరంగా మూలమలుపులు

- ఏర్పాటు చేయని హెచ్చరిక బోర్డులు
- చోటు చేసుకుంటున్న ప్రమాదాలు
- పట్టించుకోని అధికారులు

ముదిగొండ: మండలంలో పలు ప్రధాన మూల మలుపులు ప్రమాదకరంగా మారాయి. నిత్యం రద్దీగా ఉండే ఖమ్మం – కోదాడ ప్రధాన రహదారిలో మూలమలుపులు అధికంగా ఉండడంతో వాహనదారులకు ఎదురుగా వచ్చే వవాహనాలు అగపడక రెప్పపాటులో ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ క్రమంలో కొందరికి తీవ్రగాయాలు కాగా, మరికొందరు ప్రాణాలు కోల్పోతున్నారు. నెలరోజుల వ్యవధిలోనే నలుగురు మృత్యువాత పడడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

కానరాని మూలమలుపులు..

గోకినేపల్లి – వెంకటాపురం, మేడేపల్లి – కట్టకూరు, ముదిగొండ – పారిశ్రామికప్రాంతం. వనంవారికృష్ణాపురం – అమ్మపేట, అయ్యగారిపల్లి, బాణాపురం – వల్లబి, చిరుమర్రి, వనంవారికృష్ణాపురం సమీపంలో మూల మలుపు వద్ద కల్వర్టును తొలగించకుండా వదిలేయడంతో ఇక్కడ కూడా దగ్గరగా ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. వనంవారికిష్టాపురం సమీపంలోని ఓ పంక్షన్‌హాల్ వద్ద మూలమలుపు ప్రమాకరంగా ఉంది. సువర్ణాపురం–ముదిగొండ వద్ద, బాణాపురం–అయ్యగారిపల్లి వద్ద మూలమలుపులు కానరావడం లేదు. అయినా అధికారులు కనీసం హెచ్చరికబోర్డులను కూడా ఏర్పాటు చేయని పరిస్థితి ఏర్పడింది. పలుచోట్ల హెచ్చరికబోర్డులు ఉన్నా..

ప్రమాదాలు ఎక్కడెక్కడ జరిగాయంటే..

- గోకినేపల్లి – వెంకటాపురం, ముదిగొండ సమీపంలో ఇటీవల మూడు ప్రమాదాలు చోటుకున్న క్రమంలో ముగ్గురు ద్విచక్రవాహనదారులు మృత్యువాత పడ్డారు.
- ముదిగొండ పారిశ్రామిక ప్రాంతంలోని ఓ పెట్రోల్ బంక్ సమీపంలోని మూలమలుపు వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని క్షతగాత్రులు అయ్యారు.
- చిరుమర్రి సమీపంలో గతేడాది రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనగా, ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు క్షతగాత్రుడు అయ్యాడు.

పట్టించుకోని అధికారులు..

వాహనాల వేగాన్ని నియంత్రించే నాధుడే కరువైయ్యారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు వాహనదారులు మితిమీరిన వేగంతో ప్రయాణించడం వలన వారు ప్రమాదానికి గురవడమే కాకుండా ఎదుటివారు కూడా ప్రమాదాలకు గురికావడంతో.. వారి కుటింబీకులు కన్నీటి సముద్రంలో కొట్టుకుపోతున్నారు. ప్రమాదపు మూలమలుపుల వద్ద రేడియం స్టిక్కర్లు, జీబ్రా గుర్తులు వేయించాలని, కనీసం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రమాదాలు జరకుండా చూడాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

అతి వేగమే ప్రమాదాలకు కారణం..



నేషనల్ హైవేలో మూల మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఉన్నా లేకున్నా వేగాన్ని తగ్గించి నడపాలి. రాత్రి వేళల్లో రేడియం స్టిక్కరింగ్‌లు చూసుకుని వాహనాలు నడపాలి. హైవేలో డెడ్ పాయింట్‌లు గుర్తించి పరిశీలిస్తున్నాం. హైవే అధికారులతో చర్చిస్తాం. ముదిగొండ–ఖమ్మం ప్రధాన రహదారిపై గుంతలు గురించి అధికారులతో చర్చించి, చర్యలు తీసుకుంటాం. వాహనాల అతి వేగమే పలు ప్రమాదాలకు కారణాలు అవుతున్నాయి. ఇప్పటికైనా ప్రమాదాలు జరకుండా చూడాల్సిన బాద్యత సంభందిత అధికారులపై ఉంది.

– ఓ.మురళి, సీఐ, ముదిగొండ

క్రీడలతో మానసిక ఉల్లాసం

చింతకాని: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని మండల విద్యాశాఖాధికారి సలాది రామారావు అన్నారు. బుధవారం మండలంలోని రామకృష్ణాపురం సెయింట్ థెరిస్సా ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండలస్థాయి పాఠశాలల క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. మొదటి రోజు అండర్–14, 17 విభాగాల్లో బాలికలకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలను నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందించారు. కార్యక్రమంలో సెయింట్ థెరిస్సా హైస్కూల్ ప్రిన్సిపాల్ సంతోష్, కన్వీనర్ స్టీఫెన్, మండల కార్యదర్శి కృష్ణయ్య, పీడీలు తదితరులు పాల్గొన్నారు.

మామునూరు గ్రామంలో..

ఎర్రుపాలెం: మండలంలోని మామునూరు గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన ప్రభుత్వ పాఠశాలల మండల స్థాయి క్రీడల పోటీలను మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు ప్రారంభించారు. క్రీడా పతాకాన్ని డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, ఏఎంసీ చైర్మన్ బండారు నర్సింహారావులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓ మురళీమోహన్ రావు, ఎస్ఐ రమేష్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నాయకులు, పీఈటీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ఎర్రుపాలెం: క్రీడా పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఏఎంసీ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్

గర్భిణులకు సామూహిక సీమంతాలు

ముదిగొండ: పోషణ మాస ఉత్సవాల సందర్భంగా మండలంలోని మేడేపల్లిలో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీడీపీఓ శారద శాంతి మాట్లాడుతూ.. గర్భిణులు బలమైన ఆహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి అరుణాదేవి, సూపర్‌వైజర్లు ఉమారాణి, రాజకుమారి, గోపమ్మ, మాజీ ఎంపీపీ నాగలక్ష్మి, మాజీ సర్పంచ్ రమేష్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కల్లూరురూరల్: ఐసీడీఎస్ కల్లూరు ప్రాజెక్టు పేరువంచ సెక్టార్ పరిధిలో గల కొర్లగూడెం పంచాయతీలో బుధవారం మహిళలకు సీమంతం చేశారు. ఈ సందర్భంగా సెక్టార్ సూపర్‌వైజర్ దొడ్డపునేని భవాని మాట్లాడారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుజాత, అంగన్‌వాడీ టీచర్లు రాజేశ్వరి, నాగమణి, లబ్ధిదారులు, మహిళలు పాల్గొన్నారు.



కల్లూరురూరల్: మాట్లాడుతున్న సెక్టార్ సూపర్‌వైజర్ భవాని

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నూతన కమిటీ ఎన్నిక

వైరా: వైరా మున్సిపాలిటీలో పనిచేస్తున్న మున్సిపల్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా మందా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా తుమ్మల లక్ష్మణ్, సహ అధ్యక్షులుగా ఓర్సు స్వామిరాజు, బోళ్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా కొండవీటి మురళి, ఉపకార్యదర్శిగా అనుబోతు రామకృష్ణ, సహాయ కార్యదర్శిగా గజ్జెల శ్రీను, ట్రెజరర్‌గా నంజాల రంగారావు, గౌరవ సలహాదారులుగా నంద్రు నాగరాజు, మేరగు నాగరాజులతో పాటు మరో 10మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

నేత్రదానం

సత్తుపల్లిటౌన్: పట్టణానికి చెందిన కోనేరు శ్రీనివాసరావు అలియాస్ నాని(40) మంగళవారం గుండెపోటులో మృతి చెందారు. అతని నేత్రాలను కుటుంబ సభ్యుల సహకారంతో ఖమ్మం నేత్రనిధికి అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు గోగడి రవి, పెనుగొండ రమేష్, కొత్తూరు ఉమామహేశ్వరరావు, మట్టా ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

సీపీఐ నాయకుల నివాళులు

చింతకాని: మండలంలోని కోమట్లగూడెం గ్రామంలో వేముల సుబ్బయ్య 12వ వర్థంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బయ్య స్మారక స్థూపానికి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఏపూరి రవీంద్రబాబు, దూసరి గోపాలరావు పాల్గొన్నారు.

కాల్వ సర్వే అడ్డగింత



వినతిపత్రం అందజేస్తున్న రైతులు

పెనుబల్లి: పెనుబల్లి మండలం రాఘోని చెరువు ఆయకట్టు రైతులకు సీతారామ కాలువ ద్వారా సాగునీరు అందించేందుకు చేపట్టిన సర్వే పనులను మంగళవారం ఆయకట్టు రైతులు బుధవారం అడ్డుకున్నారు. కాల్వ నిర్మాణంపై అభ్యంతరం తెలుపుతూ కల్లూరు సబ్ కలెక్టర్‌తో పెనుబల్లి తహసీల్దార్ శ్రీనివాస్‌యాదవ్ వినతిపత్రం అందచేశారు. తమ పొలాల మీదుగా వెళ్తున్న కాల్వతో ఉపయోగం లేకపోగా, సీతారామ ప్రాజెక్టు నీరు వృథా అవుతుందని తెలిపారు. అంతేకాక పంటలు ముంపునకు గురవుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు స్పందిస్తూ రైతులకు నష్టం జరగకుండా చూస్తామని తెలిపారు.

పరిహారం చెల్లించాలి

మధిర: ఇటీవల కురుస్తున్న వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని బీజేపీ మండల అధ్యక్షుడు గద్దం శ్రీహరి చౌదరి అన్నారు. బుధవారం మండలంలోని నిధానపురం గ్రామానికి చెందిన గౌరకా నర్సిరెడ్డి, తిప్పారెడ్డి శ్రీనివాసరెడ్డికి చెందిన పత్తి పంటలను పరిశీలించి మాట్లాడారు. అధికారులు పంట నష్టంపై సర్వే నిర్వహించాలన్నారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, బొల్లారెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవినీతి ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలి

వైరా: వైరా మున్సిపాలిటీలో అక్రమాలకు పాల్పడిన అవినీతి ఉద్యోగులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ, ఏఐటీయూసీ వైరా నియోజకవర్గ నాయకులు బుధవారం మున్సిపల్ కమిషనర్ యు.గురులింగంకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు యర్రా బాబు, యామాల గోపాలరావులు మాట్లాడుతూ.. గతంలో అవినీతి ఆరోపణలతో విధుల నుంచి తొలగించిన వారిని తిరిగి దొడ్డి దారిలో తీసుకోవడం వల్ల మళ్లీ అవినీతి పెరిగి పొతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, కొండా, కృష్ణయ్య, రామకృష్ణ, గురుమూర్తి, ముత్తయ్య, వెంకటి, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌కు సేవా పతకం



సీపీ నుంచి సేవా పతకం అందుకుంటున్న రవికిషోర్

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న జి.రవికిషోర్ సేవా పతకం లభించింది. రఘునాధపాలెం పోలీస్‌స్టేషన్‌లో కోర్టు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న సమయంలో రెండు కేసులకు సంబంధించి కన్విక్షన్ వచ్చేందుకు కృషి చేసినందుకు కానిస్టేబుల్ రవికిషోర్‌ను ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించి సేవా పతకం అందించారు.

రాయితీ పరికరాలకు దరఖాస్తుల ఆహ్వానం

మధిర/బోనకల్/చింతకాని/ఎర్రుపాలెం: వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ మహిళా రైతులకు 50శాతం, ఇతర రైతులకు 40శాతం రాయితీపై వ్యవసాయ పనిముట్లను ఇవ్వనున్నట్లు మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం ఏఓలు కె.సాయిదీక్షిత్, వినయ్‌కుమార్, మానస, బి.సాయిశివ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా మండలాలకు మాన్యువల్ స్ప్రేయర్లు–230, పవర్ స్ప్రేయర్లు–32, పవర్ టిల్లర్–1, బ్రష్ కట్టర్లు –2, పవర్ వీడర్–1 మంజూరైనట్లు తెలిపారు. కావున ఆయా రైతువేదికల్లో ఈ నెల 17నుంచి 24వరకు దరఖాస్తులు స్వీకరించనున్నామని, ఆసక్తిగల రైతులు ఆధార్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్‌కాపీలతో పాటు రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు దరఖాస్తుతో సమర్పించాలని తెలిపారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

కొణిజర్ల: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎంపీడీఓ ఆర్.ఉపంద్రయ్య అన్నారు. బుధవారం మండలంలోని అమ్మపాలెం పంచాయతీ పరిధిలో గల మహాత్మా జ్యోతీ బా పూలే బీసీ బాలుర గురుకులాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్టోర్‌రూమ్, కిచెన్, డార్మెటరీ, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు పరిశీలించారు. అనంతరం బాలురతో కలిసి భోజనం చేశారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ రంజిత్, డిప్యూటీ వార్డెన్ నిర్మల, హెచ్ఎస్ తులసి తదితరులు పాల్గొన్నారు.

పశువుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి



కొణిజర్ల: చిన్నగోపతిలో పశువులను పరిశీలిస్తున్న ఏడీ డాక్టర్ శ్రీరమణి



మధిర: టీకా వేస్తున్న పశువైద్య సిబ్బంది

కొణిజర్ల: పాడి రైతులు పశువుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, టీకాలు క్రమం తప్పకుండా వేయాలని పశు సంవర్ధక శాఖ ఖమ్మం ఏడీ డాక్టర్ కె.శ్రీరమణి అన్నారు. బుధవారం మండలంలోని కొణిజర్ల, చిన్నగోపతి, ఉప్పలచలక గ్రామాల్లో తెల్ల, నల్ల పశువులకు గాలి కుంటు నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని ఆమె పరిశీలించి పశువులకు వ్యాధి సోకితే తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం ఆయా గ్రామాల్లో 450 తెల్ల పశువులు, 738 నల్ల పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో తనికెళ్ల వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ పి.నాగమణి, సిబ్బంది, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

- మధిర: మండలంలోని సిద్ధినేనిగూడెం, దెందుకూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన గాలికుంటు వ్యాధి నివారణ శిబిరాలను బుధవారం మండల పశువైద్యాధికారి ఉమాకుమారి ప్రారంభించి మాట్లాడారు. వ్యాధి సోకిన పశువులు, అధిక జ్వర తీవ్రతతో, నోట్లో పుండ్లుగా ఏర్పడటం వలన మేత, నీరు తీసుకోకుండా నీరసంచిపోతాయన్నారు. టీకాలు వేయించడంతో పాటు పశువుల పాకలను ప్రతిరోజు శుభ్రపరుచుకోవాలన్నారు. ఈ శిబిరాల్లో పశు వైద్య సిబ్బంది, గోపాలమిత్రలు పాల్గొన్నారు.
- ముదిగొండ: మండలంలోని వనంవారికిష్టాపురం, ముదిగొండలో పశువులకు బుధవారం గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను వేయడం జరిగిందని, ఈ కార్యక్రమం నవంబర్ 14 వరకు సాగుతుందని, పశువైద్యాధికారి అశోక్ అన్నారు.
- బోనకల్: మండల కేంద్రమైన బోనకల్‌లో 77 ఆవులకు, 263గేదెలకు గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగిందని మండల పశువైద్యాధికారి అన్వేష్ తెలిపారు. ఈ అవకాశాన్ని రైతుసోదరులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్యసిబ్బంది నాగేంద్రకుమార్, రవికృష్ణ, గోపాల్‌రావు, చిన్నయ్య, శ్రీకాంత్, గోపాలమిత్రలు పాల్గొన్నారు.
- సత్తుపల్లిటౌన్: మండల పరిధిలోని కాకర్లపల్లిలో మండల పశువైద్యాధికారి డాక్టర్ సీహెచ్ శశిదీప్ పశువులకు గాలికుంటు టీకాలు వేశారు. కార్యక్రమంలో జేవీఓ కిరణ్‌రెడ్డి, ఎల్ఎస్ఏ కరుణాకర్, చైతన్య, సాధిక, వీఏ లాల్‌బీ, పశువైద్య సిబ్బంది, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

అగ్రిమెంట్ లేకుండా సాగు చేయొద్దు

కొణిజర్ల: ఆడ, మగ రకం సీడ్ మక్క విత్తనాలు సాగు చేసే రైతులు సదరు కంపెనీ నుంచి అగ్రిమెంట్ తీసుకోకుండా సాగు చేయొద్దని మండల వ్యవసాయాధికారి డి.బాలాజీ అన్నారు. బుధవారం కొణిజర్ల మండలంలోని పలు గ్రామాల్లోని మక్కల సాగును పరిశీలించి మాట్లాడారు. ఈ ఏడాది వర్షాల కారణంగా పత్తి, మిర్చి సాగు ఆశించిన మేర లేకపోవడంతో రైతులు మక్కలపై మొగ్గు చూపుతున్నారు. ఇదే అదునుగా భావించిన కొందరు ఏజెంట్లు తమ విత్తనాలను సాగుచేస్తే అధిక దిగుబడి పెరుగుతుందని ప్రలోభాలకు గురిచేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. కావున రైతులు అప్రమత్తంగా ఉండి కంపెనీతో అగ్రిమెంట్ చేసుకున్న తర్వాతే విత్తనాలు తీసుకోవాలన్నారు.

ఏఎంసీ పాలక మండలి సమావేశం



సమావేశంలో పాల్గొన్న చైర్మన్ గంగారావు, డైరెక్టర్లు

వైరా: వైరా ఏఎంసీ పాలక మండలి మొట్ట మొదటి సమావేశం చైర్మన్ బొర్ల గంగారావు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు, మార్కెట్ చెక్‌పోస్టుల ద్వారా ఆదాయం పెంచే మార్గాలు, మార్కెట్ అభివృద్ధికి రోడ్డు వెంట షాపింగ్ కాంప్లెక్స్‌నిర్మాణాలు చేపట్టడం తదితర విషయాలపై తీర్మానాలు చేశారు. యార్డ్‌లో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు చేశారు. ఈ సమావేశంలో సొసైటీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా ఏడీఏ టి.కరుణశ్రీ, ఏఎంసీ డైరెక్టర్లు నాగేశ్వరరావు, గోపి, బాబూరావు, మురళీ కృష్ణ, తిరపతిరావు, వెంకటేశ్వరరావు, మౌలాలీ, సత్యం, మల్లేశ్వరి, వెంకటేశ్వరరావు మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

పైలేరియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు



రక్త నమూనాలు సేకరిస్తున్న వైద్య సిబ్బంది

కొణిజర్ల: కొణిజర్ల పీహెచ్‌సీ వైద్యాధికారి యం.శారద ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రం కొణిజర్ల, విక్రమ్‌నగర్ గ్రామాల్లో పైలేరియా(బోదకాలు) వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా దోమ కాటు వల్ల వచ్చే పైలేరియా గురించి ఆయా గ్రామస్తులకు వివరించారు. సీహెచ్‌ఓ జి.దుర్గా మల్లేశ్వరి, హెల్త్ సూపర్‌వైజర్ వి.భాస్కర్‌రావు, రోజారాణి, ఎల్‌టీ వీరయ్య, అసిస్టెంట్ నరసింహారావు, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు సూర్యనారాయణ



సూర్యనారాయణ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

పెనుబల్లి: సీపీఎం సీనియర్ నాయకుడు చలమాల సూర్యనారాయణ 43వ వర్ధంతిని స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించాక వివిధ పార్టీల నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి, చలమాల విఠల్‌రావు, జాజిరి శ్రీనివాసరావు, తాండ రాజేశ్వరరావు, గాయం తిరుపతిరావు పి.వెంకటేశ్వరరావు, కమలాకర్‌రావు, వంగా గిరిజాపతిరావు మాట్లాడారు. ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి సూర్యనారాయణ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వరరావు, అన్నపురెడ్డి శ్రీనివాస్, వంగా గిరిజాపతిరావు, మల్లెల శ్రీనివాసరావు, వేముల నర్సింహారావు, లక్ష్మీనారాయణ, జ్యోతి, రజిని, వీరస్వామి, కండే సత్యం, గుడిమెట్ల బాబు పాల్గొన్నారు.

సీఈఓకు సన్మానం

వేంసూరు: వేంసూరు మండల లచ్చన్నగూడెం సొసైటీ సీఈఓగా ఎనిమిదేళ్ల పనిచేసి బదిలీపై కందుకూరు సొసైటీకి వెళ్లిన గోపిరాజును.. లచ్చన్నగూడెం సొసైటీ చైర్మన్ గంద్ర సోమిరెడ్డి, పాలకవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ రజిత, సొసైటీ వైస్ చైర్మన్ పుచ్చాకాయల నాగేశ్వరరావు, డైరెక్టర్లు రాంబాబు, శ్రీనివాసరెడ్డి, గరికపాటి శ్రీనివాసరావు, గుత్త శ్రీనివాసరావు, కృష్ణరెడ్డి, సోమిరెడ్డి, అంజిరెడ్డి, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

పల్లిపాడు - ఏన్కూరు రోడ్డు మరమ్మతులు చేయాలి



నిరసన చేస్తున్న బీజేపీ నాయకులు

కొణిజర్ల: మండలంలోని పల్లిపాడు నుంచి ఏన్కూరు మండల కేంద్రం వరకు ఉన్న రోడ్డును తక్షణమే పునర్నిర్మాణం చేపట్టాలని కోరుతూ.. బీజేపీ వైరా నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పల్లిపాడు సెంటర్లో నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్‌బాబు, కార్యదర్శి సైదేశ్వరరావు మాట్లాడుతూ.. వర్షాలకు రోడ్డుపై గుంతలు ఏర్పడి బురదమయంగా ఉందని, ఆర్‌అండ్‌బీ అధికారులు తక్షణమే మరమ్మతులు చేయించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కార్తీక్, వెంకటేశ్వర్లు, రామారావు, శ్రీనివాసరావు, వెంకటకృష్ణ, కల్యాణ్, మురళి, వెంకటేష్, అనీల్ పాల్గొన్నారు.

ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం జయంతి

మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో బుధవారం ఏపీజే అబ్దుల్‌కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు అబ్దుల్‌కలాం విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థులందరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని ఆకాంక్షించారు.

– సాక్షి నెట్‌వర్క్



ముదిగొండ: అబ్దుల్‌కలాం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు